


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 3 డిసెంబర్ 2025 పేజీలు 8


### వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో..

# నైపుణ్యాన్ని పెంచుతాయి

**జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: విద్యార్థుల్లో సృజనాత్మకత,ఆవిష్కరణలు మరింత పెపొందిస్తుందని,వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని మరింత పెంపొందిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ ఎగ్జిబిషన్,జిల్లా స్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి,ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ ప్రదర్శనద్వారా విద్యార్థుల భావనలు ప్రయోగశాలలో నేరుగా పాల్గొనడానికి,జ్ఞానాన్ని బలోపేతం చేయడానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రదర్శనలను తిలకించాలని, మంచి అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని, సైన్స్ అంటే జీవితమని, భవిష్యత్తు అంతా యువత చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయినుంచి రాష్ట్ర స్థాయిలో రాణించి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంవల్ల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలను చేపట్టి,ఇందులో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులను

మిగతా 2లో

### ఆక్రమణదారులపై

# హైడ్రా కొరడా..!

- ఆదర్శ్ బస్తీ సమస్యలను పరిష్కరిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక




హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్: అక్రమ నిర్మాణాల వల్ల డ్రైనేజ్ సమస్యలు పెరుగుతున్నాయని, వాటి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, కబ్జాదారులు హైడ్రా ను గుర్తుంచుకోవాలని తర్వాత తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందినీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. హిమాయత్‌నగర్ ఆదర్శ్ బస్తీలో స్థానికుల ఫిర్యాదుల మేరకు మంగళవారం రంగనాథ్ బస్తిలోపర్యటించారు.బస్తీ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. సివరేజ్, వాటర్ సప్లై లైన్స్ డ్యామేజ్ అయి కలుషిత నీరు వస్తోందని నివాసులు తెలిపిన నేపథ్యంలో, వాటర్ వర్క్స్, జీహెచ్‌ఎంసి అధికారులతో కలిసి పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 అంగుళాల పైప్‌లైన్ ఉండాల్సిన చోట 4 అంగుళాల పైపులు ఉండటంతో లీకేజీలు ఏర్పడ్డాయని గుర్తించామని అన్నారు. బస్తీ పక్కన ఉన్న నాలా వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపడతామని రంగనాథ్ హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి స్పందించిన కమిషనర్‌కు స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, బస్తీ వాసులు, వివిధ పార్టీల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

### కుక్కల బెడదతో

# ప్రాణాలకు రక్షణ ఏది..?

**విపరీత కుక్కల బెడదతో ప్రాణ రక్షణ కరువు**





హయత్ నగర్, మేజం న్యూస్: కుక్మకల బెడదతో ప్రాణాలకు రక్షణ కరువవుతున్నదని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరే టర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని హయత్ నగర్ శివగంగా కాలనీలో మంగళవారం ఉదయం ఓ బాలుడిపై వీధి కుక్కల దాడి చేశాయి. సమాచారం అందుకున్న కార్పొరేటర్ ఘటనా స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. బాధితుడుని తక్షణ వైద్యం కొరకు నల్లకుంట ప్రభుత్వ హాస్పిటల్ కు 108 అంబులెన్స్ సహాయంతో పంపించారు. అవసర చికిత్స కోసం రూ. 10,000/- ఆర్థిక సాయంగా అందజే శారు. అదే విధంగా ఘటన గురించి జీహెచ్?ఎంసీ మేయర్, కమిషనర్, ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్, వెటర్నరీ అధికారులకు తక్షణ సమాచారం అందజేసి అవసర చర్యలు తీసుకోవాలని కోరారు.

# మతసామరస్యతకు ప్రతీక..గ్యార్వీ షరీఫ్

### మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గ్యార్వీ షరీఫ్ మత సామరస్యతను ప్రతిబింబిస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రహీముద్దీన్ ఆధ్వర్యంలో మౌలాలి హెచ్ బీకాలనీ (లయన్స్ క్లబ్ వెనుక భాగం)లో సోమవారం రాత్రి 'గ్యార్వీ షరీఫ్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హన్మంతరావు హజ రైనారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం, నిర్వా హకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ పావనీ రెడ్డి, మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వకీల్ సలీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఫరూక్, సీనియర్ నాయకులు గుండా నిరంజన్, హమీద్, సత్యనారాయణ, వెంకటేష్, మైము దాబేగం, షేక్ జాన్ బీ, షకీల్ స్థానిక ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### అమరావతి హైస్కూల్‌కి ఛాంపియన్‌షిప్ టైటిల్

# క్రీడాస్ఫూర్తితో అద్భుత విజయం!



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చైల్డ్ ఫ్యూచర్ స్పోర్ట్స్ అకాడమీ ఇంటర్‌స్కూల్ టోర్నమెంట్స్‌లో యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ అమరావతి హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అత్యద్భుత ప్రతిభ, క్రమశిక్షణ, టీమ్‌వర్క్ మరియు నిజమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఈ పాఠశాల విద్యార్థులు ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకోవడం ఎంతో ఆనందదాయకం. విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్య అతిథిగా నిమ్స్ మే డైరెక్టర్ శ్రీకాంత్ చేతులు మీదుగా టైటిల్ అందుకున్నారు.

**యాజమాన్యం కృతజ్ఞతలు:** ఈ విజయం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రిన్సిపాల్ ప్రోత్సాహం, మార్గదర్శనం, ఉత్తేజం వెలకట్టలేనిదని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. వారి ప్రేరణతోనే విద్యార్థులు ఈ స్థాయిలో మెరిశారని కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ రెడ్డి, కవిత ప్రోత్సాహం అభినందనీయం.

**అభినందనల వెల్లువ:** విజేతలైన విద్యార్థులు, టోర్నమెంట్స్‌లో పాల్గొన్న ఇతర విద్యార్థులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు అందరికీ యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. ఇదే స్ఫూర్తితో ఇకముందు మరిన్ని విజయాలు సాధిద్దాం!" అని పేర్కొంటూ, మరోసారి అమరావతి హైస్కూల్‌కి గర్వకారణమైన ఘనత లభించిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ సదర్భంగా లయన్ డాక్టర్ ప్రఫుల్లా రెడ్డి అభినందించారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో.. నైపుణ్యాన్ని పెంచుతాయి

**మొదటి పేజీ తరువాయి :**

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రసంగిస్తూ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్‌లో 179 ఏగ్జిబిట్స్ ప్రదర్శనలో ఉంచారని,బాల్ వైజ్ఞానిక ప్రదర్శననుంచి 130కిపైగా ఏగ్జిబిట్స్ ప్రదర్శించారని, జిల్లా స్థాయి ప్రదర్శనకు జ్యూరీలుగా వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లుకూడా పాల్గొనడం జరిగిందని, జిల్లా స్థాయి ప్రద ర్శన రెండు రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డా. బిష్వ సురేఖ,మాజీ రాజ్యసభ సభ్యులు,హనుమాన్ ఏడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వి. హనుమంతరావు, సెక్రెటరి మైథిలి శరన్,నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్,నాంపల్లి డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్లు, నాంపల్లి జోన్ డిప్యూటీ ఐ.ఓస్ విశ్వనాథం గుప్తా,సైన్స్ అధికారి ధర్మేందర్,నాంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్‌తోపాటు వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు,టీచర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏ.పి.మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఏన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తిగా సహకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బ్యాంకు డైరెక్టర్ల ఏన్నికలు ఈనెల 7వ తేదిన నిర్వహించనున్న నేపథ్యంలో ఏన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో ప్రత్యేకంగా ఏన్నికల విధి విధానాలపై జిల్లా కలెక్టరే ట్‌లోని సమావేశ మందిరంలో నగర అదనపు సి.పి.



తాప్సీర్ ఇక్బాల్,సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏన్నికల్లో మొత్తం 37,000 మందికిపైగా ఓటర్లు బ్యాలెట్ విధానంలో తమ ఓటును వినియోగించుకోనున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఏన్నికల్లో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ముంబై,రాజస్తాన్‌లోని జైపూర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరుతోపాటు రాజస్థాన్‌లోని జైపూర్,భిల్వాడ, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ,వి శాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు,తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌తోపాటు ఖమ్మం,కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఏన్నికలు జరుగనున్నట్లు ఆమె చెప్పారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్, సరోజినీదేవి వనీత మహా విద్యాలయంలో మొత్తం 68 పోలింగ్ కేంద్రాలు,మహారాష్ట్ర, రాజస్తాన్, ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఏన్నికలు జరుగనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఏన్నికల విధి విధానాలు తప్పక పాటించాలని,ఏన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆమె తెలిపారు. పోలింగ్ ఈనెల 7వ తేదిన ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటల వరకు చేపట్టనున్నట్లు,ఓట్ల లెక్కింపు,ఈనెల 8వ తేదిన జరుగుతుందని,అందుకుగాను అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఏన్నికల నిబంధనలు,పోలింగ్ విధానంను పాటించాల్సిన మార్గదర్శకాలు,బాధ్యతల గురించి సభ్యులకు క్లుప్తంగా వివరించారు. ఏన్నికలు పూర్తిగా పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేయడం, ప్రలోభాలు ఇవ్వడం,నకిలీ ఓటు వేయడం,అనుమతిలేని వస్తువులు వెంట తీసుకురావడం,,రెండు సార్లు ఓటు వేయడానికి ప్రయత్నించడం,పోలింగ్ ప్రక్రియలో అంతరాయం కలిగించడంవంటి ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగర అదనపు పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ప్రసంగిస్తూ పోలింగ్ స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగ్గా తమ గుర్తింపు పత్రాలు తీసుకువచ్చి, అనుమతించని వస్తువులను పోలింగ్ కేంద్రాల్లోకి తీసుకురాకుండా విధి నిర్వహణలోనున్న సిబ్బందికి పూర్తిగా సహకరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇంక్ పెన్నులు,వాటర్ బాటిల్స్,సెల్ ఫోన్లను అనుమతిలేదన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ,ఏ.సి.పి. ప్రవీణ్,డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసన్నతోపాటు పోటీలోనున్న అభ్యర్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో నేడు శ్రీ కాంతాచారి వర్ధంతి కార్యక్రమం

## ఉద్యమ కారులు తరలి రావాలన్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃతెలంగాణ మలి దశ ఉద్యమ అమరుడు శ్రీ కాంతాచారి వర్ధంతి కార్యక్రమం బుధవారం ఎల్బీనగర్ చౌరస్తాలో జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిదులు, ముఖ్యంగా విశ్వకర్మలు తరలి వచ్చి అమరుడు శ్రీ కాంతాచారికి నివాల్లు అర్పించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు, ఆకాంక్షను వ్యక్తం చేయడం కోసం ఎల్బీనగర్, మహేశ్వరం, ఇబ్రాహింపట్నం, ఉప్పల్, మలక్‌పేట, అంబర్‌పేట ప్రాంతాల నుంచి ఉద్యమకారులు, జెఎసి ప్రతినిదులు తరలి రావాలని జగన్నాదం కోరారు.

# రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ సమీక్షా సమావేశంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# శ్రీమద్ భగవద్గీత మానవులందరికి దివ్య మార్గదర్శిగా భాసిల్లుతుంది-బి.వి. విష్ణు మహరాజ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః దీవాన్ దేవ్‌డిలోని శ్రీచైతన్య గోండియా మఠ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ శ్రీచైతన్య గోండియా మఠ్ ప్రధానాచార్యులు బి.వి. విష్ణు మహరాజ్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ శ్రీమద్ భగవద్గీత మానవులందరికి దివ్య మార్గదర్శిగా భాసిల్లుతుందని,శ్రీకృష్ణ భగవానుడు ప్రత్యేకంగా మనుషులకు కర్తవ్యాన్ని నిర్వహించినప్పుడే తగిన ఫలం లభిస్తుందన్నారు. ఏవరుకూడా మరణంపట్ల ఏమాత్రం భయపడవద్దని,భగవద్గీత మూడు ప్రధాన మార్గాలను చూపెడుతుందని,వాటిలో కర్మ యోగ,జ్ఞానయోగ,భక్తియోగలని ఆయన చెప్పారు. కర్మలు చేయడం,ఫలితంపట్ల ఏమాత్రం చింతించవద్దని,ఏవ్యక్తి అయితే లోభ్,క్రోధ్,అహంకారంనుంచి ముక్తిపొంది,ప్రేమ,భక్తి,సమభావ్‌ద్వారా ఈశ్వరుడిని స్మరిస్తారన్నారు. అదే జీవనానికి స్వచ్ఛమైన లక్షణ ప్రాప్తి కలుగుతుందన్నారు.

# కుల ధృవీకరణ పత్రం కోసం అభ్యర్థుల తిప్పలు

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు మీసేవ కేంద్రం నుంచి కుల ధృవీకరణ పొందడానికి నానా తిప్పలు పడుతున్నారు. సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే వారు నామినేషన్ వేసే సమయంలో కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలి. పోటీ చేసే అభ్యర్థులు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సైట్ ఓపెన్ కాకపోవడంతో కుల ధృవీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు జారీ చేయడం లేదు. దీంతో పోటీ చేసే అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. నేటి నుండి నామినేషన్ ప్రారంభం కావడంతో కుల ధృవీకరణ పత్రాలు చేతికందకపోతే తాము నామినేషన్లు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు.

సూర్య
www.suryaa.com



## సుస్వర రాగ మాలిక !!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వీణాపాణి మాగ్నిఫీసెంట్ మ్యూజిక్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. త్యాగరాయ గానసభలో ఈ వేడుక జరిగింది. ఘంటసాల 103వ జయంతిని పురస్కరిం చుకుని ఈ పాటల కార్యక్రమం జరిగింది.డాక్టర్ జీ ఎం శ్రీదేవి సమర్పణలో పాటల విభావరి జరిగింది.గాయని ఇంద్రాణి పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. హాయి హాయిగా జాబిలి...ఊరేది పేరేది ఓ చందమామ..నాలో నీవై నీలో నేనై....పరుగులు తీయాలి గిత్తలు ఉరకలు వీయాలి...తదితర పాటలను గాయనీ గాయకులు ఆలపించారు.డా. జీ ఎమ్ శ్రీదేవి/ఇంద్రాణి /అనుముల ప్రభాకరా చారి /పాటలను పాడారు.

## ఆర్ కె నగర్ లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన - నాలా పనులకు ట్రాఫిక్ డైవర్షన్ పరిశీలన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్ లో మంగళ వారం కార్పొరేటర్ శ్రవణ్, మల్కాజిగిరి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహాతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బందర్ పోచమ్మ దేవాలయం చేపట్టబోయే నాలా పనుల నిమిత్తం ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సమస్యలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,కమాన్ ముందు వర్షం పడ్డప్పుడల్లా చిన్న చెరువులా తయారవుతుండడంతో పై నుంచి వచ్చేటువంటి వర్షపు నీటిని నాలాలోకి మళ్లించేందుకు బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం దాదాపు 50 లక్షల రూపాయలు మంజూరైనాయని తెలిపా రు. అదే విధంగా వర్షం పడినప్పుడల్లా ఆర్కే నగర్ బ్రిడ్జి కింద పెద్ద మోతాదులో నీరు ఆగడంతో వాహన చోద కులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతుండ టంతో పైప్ లైన్ పనులు చేప ట్టేందుకు దాదా పు 25 లక్షల రూపాయలు మంజూరైనాయ ని చెప్పారు. ప్రధాన రహదారి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈ పనులను చేప ట్టేందుకు ముందస్తుగా ట్రాఫిక్ సిఐతో కలిసి పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఈఈ లక్ష్మణ్, ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, నందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# తెలుగువారి హృదయాలలో చెరగని ముద్ర మహానటి సావిత్రి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : తెలుగువారు జీవించి ఉన్నంత వరకు మహానటి సావిత్రి జీవించి ఉంటారని, తెలుగువారి హృదయాలలో చెరగని ముద్ర సావిత్రి వేసుకున్నారని ప్రముఖ సినీ నటి శివ పార్వతి అన్నారు .సావిత్రి 90 వ జయంతి సందర్భంగా సంగమం ఫౌండషన్ చైర్మన్ ఎం. సంజయ్ కిషోర్ నిర్వహణలో నిర్వహిస్తున్న సావిత్రి
మహోత్సవంలో భాగంగా మంగళవారం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో సావిత్రి పాటల పోటీలను శివ పార్వతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ జూనియర్స్ విభాగంలో 40 మంది చిన్నారులు సావిత్రి నటించిన చిత్ర గీతలను ఆలపించారు. ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారిణి యశస్విని, లలిత సంగీత గాయని సంయుక్త న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. డిసెంబర్ 3 న జూనియర్స్, 4న తేదీ సీనియర్స్ విభాగాలు పాటల పోటీలు ఉంటాయని సంజయ కిషోర్ తెలిపారు. సావిత్ర ఫిలిం ఫెస్టివల్ లో భాగంగా పైడి జయరాజ్ థియటర్ లో 'మిస్సమ్మ' చిత్ర ప్రదర్శనను ప్రదర్శించారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి



**ఆ ప్రయాణంలో మేము భాగమవ్వాలనుకుంటున్నాం**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కంపెనీ 12 ఏళ్ల విజయోత్సవాల సందర్భంగా, ఉద్యోగుల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు "పెడల్ టు ప్రోగ్రెస్" పేరుతో 12 కి.మీ సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ దుర్వాసుల మాట్లాడుతూ, ఉద్యోగుల శ్రేయస్సు సంస్థకు ప్రధాన ధ్యేయమని, పర్యావరణ అవగాహన మరియు ఆరోగ్యకర జీవనశైలి ప్రోత్సహించడం తమ లక్ష్యమని అన్నారు. ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్దఎత్తున పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. సైక్లింగ్ గుండె ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుందని, ఇది సులభమైన వ్యాయామమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సంస్థ అభివృద్ధికి బలమని కంపెనీ నమ్ముతోంది. నర్సింఘి సైక్లింగ్ హబ్ నుండి టిఎస్పిఏ యాక్సెస్ పాయింట్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ముగ్గురు ఉత్తమ టీమ్‌లకు బహుమతులు, అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని డైరెక్టర్ శ్రీరామ్ దుర్వాసుల ప్రారంభించారు.

## సనత్ నగర్ స్టేషన్ పరిధిలో మహిళ మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్:ఓ మహిళ మృతి చెందిన సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 55 నుంచి 65 సంవత్సరాల వయసు గల ఓ మహిళ ఫతేనగర్ లోని ఉంటూ యాచన చేస్తూ జీవనం సాగిస్తోంది.నవంబరు 29న ఫతేనగర్ పోచమ్మ గుడి వద్ద గల ఫుట్ పాత్ పై నిద్రపోయింది.ఈ క్రమంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు అంచనా వేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.పోలీసులకు సమాచారం అందడంతో అదే రోజు సంఘటనా స్థలానికి సనత్ నగర్ స్టేషన్ సిబ్బంది వెళ్లారన్నారు.ఆమె మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.మహిళకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు సనత్ నగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.9490617132,8331013246 సమాచారం ఇవ్వాలని సూచించారు.

## లలిత సంగీతంలో సాహిత్యాంశం పై అధ్యయన శిబిరం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 20వ శతాబ్దంలో పుట్టి ఆకాశవాణి వంటి వేదికల ద్వారా వికాసం పొంది నేటికీ తెలుగువారిని అలరిస్తున్న లలిత సంగీతంలో సాహిత్యాంశాన్ని విశ్లేషించి చూపే అధ్యయన శిబిరాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు డిసెంబర్ 25న హైదరాబాదులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహించ తలపెట్టింది. ప్రధానంగా ఆధునిక కాలంలో భావ, అభ్యుదయ కవిత్వ యుగాల్లో పేరెన్నికగన్న కవుల కలాల్లో నుంచి జాలువారి సంగీత దర్శకుల చేత అద్భుత స్వరాలను కూర్చుకొని శ్రోతలను అలరిస్తూ ఉన్న లలిత సంగీతంలో సాహిత్యాంశను పలువురు విద్వాంసులు సోదాహరణంగా విశ్లేషిస్తారని సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యం తెలిసి భావాన్ని గ్రహించి పాడడంలో యువతకు అవగాహన కల్పిస్తారు. ప్రముఖ గాయకుడు, సంగీత గురువు కొమండూరి రామాచారి సమన్వయ కర్తగా వ్యవహరిస్తారు. ఈనెల 20వ తేదీలోగా 30 ఏళ్ళలోపు వారు తమ వివరాలతో 9603727234 వాట్సాప్ నంబర్ లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

## జీహెచ్ఎంసీ చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తి

**ఈ నెల 4 వ తేదీన ప్రారంభానికి ఏర్పాట్లు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో చేపట్టిన సుందరీకరణ పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. ఫౌంటైన్, ల్యాండ్ స్కేపింగ్, గాంధీజీ, డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలు, పెయింటింగ్ పనులు పూర్తి అయ్యాయి. ప్రారంభానికి వీలుగా తుది మెరుగులు దిద్దుతున్నారు. సుందీరకరణ పనుల పురోగతిని ఇప్పటికే పలుమార్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,అధికారులు పరిశీలించారు.ఈ నెల 4 వ తేదీన ఫౌంటైన్, గాంధీజీ, డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**IN THE COURT OF THE 1st Addl JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR**
O.S.NO. 631 OF 2025
BETWEEN:
PENDYALA RANI
... PLAINTIFF
AND
THE TAHSILDAR, Rajendranagar And another ...DEFENDANTS
D-2 ALL CONCERNED
**NOTICE**
The Plaintiff had filed the above suit for declaration to declare her as the Legal Heirs of deceased Pendyala Prem Kumar who died on 23.05.2021. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 18.12.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
(BY ORDER OF THE COURT)
Sd/ **K.SATYAN ARAYANA**
Advocate,
H.No.1-3-33, Budwel,
Rajendranagar Mandal,
Ranga Reddy District.

NOTICE
**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE: R.R. DISTRICT: AT: L.B.NAGAR**
I.A.No. 575 of 2014
In
O.S.No. 2603 of 2008
Between:
V. Praveen Kumar Reddy
...Petitioner/Plaintiff
And
G. Raja Rao and others
...Respondents/Defendants
To,
1. G. Raja Rao, S/o: Late G. Narasinga Rao Aged 77 years, Occ: Retired employee, R/o: M.C-137, Malkpet Colony, Hyderabad. (Defendant No.1)
2. S.V.A. Kiran, S/o: S.V. Rao Aged 48 years, 0cc: Business, R/o:16-11-16/156, Sripuram Colony, Malkpet, Hyderabad. (Defendant No.2)
3. M/s. Kiran Builderrs, Reprasented by it's propriter, S.V.A Kiran, S/o: S.V. Rao Aged 48 years, 0cc: Business, R/o:16-11-16/156, Sripuram Colony, Malkpet, Hyderabad. (Defendant No.3)
4. M. Srinivasulu S/o: M. venkateshwar Rao Naidu, Aged about 62 years, Occ : Service R/o: H.No. D-6/111, N.F.0 Colony, Hyderabad. (Defendant No.5)
...Respondents No.'s 1, 2, 3 and 5/Defendants No.'s 1, 2, 3 and 5
Please take notice that. the Plaintiff filed a suit for declaration of title and to declare the Registered sale deeds bearing documents No.'s 3682/2002, dt: 21-09-2002 and Document No. 3881/2004 dt: 26-07-2004 and document No. 2368/2005 dt: 16-5-2005, as null and void and not binding on the plaintiff and perpetual injunction restraining the Respondents/Defendants his men, agents, henchmen or any person/s claiming through the Respondents/ Defendants from interfering with his peaceful possession and enjoyment over the Suit Schedule Property and that the above suit was dismissed for default. Hence, the Petitioner/Plaintiff filed a Petition to Restore the suit to its original position vide I.A No.575/2014 and you are the Respondents No.'s 1, 2, 3 and 5/ Defendants No.'s 1, 2, 3 and 5 in the above I.A. No. 575 of 2014 in 0.S.No.2603 of 2008 required to appear personally or through Advocate/Advocates on 16-12-2025 at 10:30 A.M. in the above 0.S No.2603 of 2008 before the Hon'ble III Additional Senior Civil Judge: R.R. District at L.B. Nagar failing which the matter will be decided on merits.
//By order of the court//
**K.NAGA PRASAD.** Advocate & Associates,
0/0: Plot No.7 N/P, H. No. 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony,
Kothapet, Hyderabad-102.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
O.S.No. 799 OF 2025
BETWEEN:
Smt Pochampally Renuka and others
...Plaintiffs
And
1 LIC Housing Finance Limited , 2 The Tahasildar, Malkajgiri Mandal 3 All Concerns ...Defendants
NOTICE
To,
Defendant No.3 : All Concerns
Please take notice in the above case which is filed by the Plaintiffs against All Concerned for Declaration to Declare the Plaintiffs are the Legal Heirs of Deceased Pochampally Govind Raj. The Plaintiff No.1 is Mother and Plaintiff No.2 is Brother of deceased Late Pochampally Govind Raj, he died on 01.04.2022 leaving behind the Plaintiff No.1 & 2 as his legal Heirs. The Hon'ble Court posted the above case for appearance of All concerned person(s), on 26.11.2025 either in person (s) or through Advocate(s) at 10-30 A.M. before the Hon'ble I Addl Junior Civil Judge, Medchal-Malkajgiri District, At : Kuchaiguda. Therefore, the concerned persons are requested to appear on 12.12.2025 at 10.30 AM without fail, failing which the matter will be heard and decided on merits.
// BY ORDER OF THE COURT //
**G.MURALI MOHAN,** TS/1069/2005
**M.NARESH P.MOUNIKA**
ADVOCATES
Flat No.G-1, H.NO.12-1-508/B/47, Mallika Nest Apartment, Sripuri Colony, Lalapet, Secunderabad-500040 TS. Cell: 99515 41667.

**IN THE COURT OF HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE - CUM-VIII ADDITIONAL JUDICIAL MEGISTRAT OF FIRST CLASS AT: MEDCHAL ATHEVELLY**
O.S.No. 693 of 2025
BETWEEN:
Nagam Jayapal Reddy,& othrs
...Plaintiff
And
1. The Tahsildar Malkajgiri Mandal, Medchal District,
2. All Concerned. ... Defendants
WHEREAS the above-named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2.
You are i.e., D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 17th day of December 2025 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined experty.
(BY ORDER OF THE HON'BLE COURT)
Place: Medchal Athevelly
Date: 02.12.2025.
M/s **M.RAVINDER REDDY**
**PALLE RAJASHEKHAR**
**K.RAMESH GOUD**
ADVOCATES
H.No: 13-6-460/19, Mahesh Nagar,
Shivbagh, Near Gudimalkapur,
Vegetable Market, Hyderabad,
Telangana- 500028.
Cell No:9849157351.

# కనుల పండువగా భాగ్యనగర్ జాతీయ నృత్యోత్సవాలు

## ప్రఖ్యాత నర్తకీమణులకు భాగ్యనగర్ జాతీయ పురస్కారాలు








రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : నట నృత్య విరాట్ గా ప్రసిద్ధి పొందిన కూచిపూడి నాట్య గురు మహంకాళి మోహన్ వేలాది ప్రదర్శనలతో దేశ విదేశాల్లో గుర్తింపు పొందారని, వారి నృత్య సేవలు అమరం అజరామరం అని పలువురు వక్తలు అన్నారు . శ్రీకీర్తి నృత్య అకాడమి ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలో భాగ్యనగర్ జాతీయ నృత్యోత్సవాలు ఘనంగా నిర్వహించారు . వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ నృత్య కళాకారులతో పాటు తెలుగు రాష్ట్రాల కళాకారులు పాల్గొని నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. . వివిధ నాట్య సంస్థల బృందాలు కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్, ఒడిస్సి ప్రదర్శనలతో విశేషంగా ఆకట్టుకున్నారు. డాన్స్ ఇండియా ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ కుమార్ నేతృత్వంలో ప్రముఖ నాట్యగురు డాక్టర్ సజని వల్లభనేని ఆధ్వర్యంలో నృత్యోత్సవాలు కనువిందు చేశాయి. ఇటలీలో పుట్టి ఒరిస్సాలో ఒడిస్సి, చౌ నృత్యాలు నేర్చుకుని గొప్ప నర్తకిగా గుర్తింపు పొందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇలియానా సిటారిస్టిని మహంకాళి మోహన్ జాతీయ స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. మహంకాళి మోహన్ జాతీయ యువ పురస్కారాలతో డాక్టర్ దివ్యసేన (భరతనాట్యం, తమిళనాడు), శ్వేత వెంకటేష్ (కథక్, కర్ణాటక)లను సన్మానించారు. డాన్స్ ఇండియా ఉత్తమ నృత్య సంచాలకులుగా మహారాష్ట్ర కళాకారిణి కశ్మీరా త్రివేదిని సత్కరించారు. భాగ్యనగర్ జాతీయ పురస్కారాలను డాక్టర్ వనజా ఉదయ్, డాక్టర్ వేలూరి సుమిత్ర, డాక్టర్ కె. రత్నశ్రీ, డాక్టర్ ఆర్. సుధాకర్, డాక్టర్ విజయ్ పాల్, డాక్టర్ హెచ్. అనిత స్వీకరించారు. భాగ్యనగర్ రాష్ట్రీయ పురస్కారాలతో ఎం. శ్రీవల్లి (లక్నో), తెలంగాణ కూచిపూడి నాట్య గురువులు అడపా భరణి, బాలాజి, పేరిణి శ్రీనివాస్, క్రాంతి కిరణ్, స్నేహ, లోక చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నళిని, శ్రీలత నారపరాజు, వసంత సంధ్య లను సన్మానించారు. ఈ వేడుకలో బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ కె. గీతామూర్తి, ఐసీసీఆర్ జోనల్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ (బెంగళూరు), తెలుగు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కోట్ల హనుమంతరావు, కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ, డాక్టర్ కళాకృష్ణ, డాక్టర్ భాగవతుల సేతురామ్, బొప్పన నరసింహారావు పాల్గొని కళాకారులను సత్కరించారు. లోక చందు ఆంధ్ర నాట్యం ప్రదర్శించగా, మధ్యాహ్నం నుంచి 20 పైగా బృందాలు కూచిపూడి నృత్యాలతో ఆకట్టుకున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వచ్ఛమైన గాలిని స్వచ్ఛమైన నీటిని మనము మన పిచ్చి చేష్టలు తోమన ప్రకృతిని మన స్వచ్ఛతను మనమే కాపాడుకోలేకపోతున్నామని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులలో సిటీకి దూరం గా ఉన్న ఫ్యాక్టరీలు సిటీ నడి మధ్యలో ఉన్నాయి వాటి వలన ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయి పోతున్నారు, కొద్ది రోజుల్లో ఇది మరీ ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది ఇప్పటికైనా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకొని ప్రజలు ఆరోగ్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవ సందర్భంగా, పర్యావరణ పరిరక్షణ సమితి చేర్మెన్ లయన్ అన్నెం కోటిరెడ్డి పేర్కొన్నారు.

## సమ్మోహనం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భక్త కన్నప్ప చిత్రం లోని పాటలకు అనుముల ప్రభాకరా చారి /పి.ఉష నాట్యం అభినయం చేశారు.ఈ ప్రదర్శన సమ్మోహనంగా సాగింది. శివ శివ భక్తవ శంకర .. కండే గెలిచింది కన్నె దొరికింది..పాటలకు వీరు అభినయం చేశారు. నటునిగా చక్కని హావభావ విన్యాసం పాత్రలో లీనమైన తీరు ఆహార్య అమరిక ..గాయకుడూ కావడం తో పాత్ర ప్రదర్శనలో నైపుణ్యాన్ని చూపిన తీరు తో అనుముల ప్రభాకరా చారి అభినందనలు అందుకున్నారు. నాట్య మయూరి అభినయ శిఖామణి హై కోర్టు అడ్వకేట్ పి. ఉషా నాట్యం తో ప్రశంసలు అందుకున్నారు.వీణా పాణి కళానిలయం సంస్థ వేడుకలో ఈ కార్య క్రమం జరిగింది.కితార్జునీయ ఘట్టాన్ని ప్రదర్శించారు. డా. జీ ఎం శ్రీదేవి( కళా ప్రవీణ బహుగళ గాయని సంస్థ అధ్యక్షురాలు )- గాయత్రి అభినయం గొప్పగా వుంది.పలు సినీ గీతాలను ఆలపించారు అక్షయ ( శ్రీ హరి హర నాట్యాలయం) నృత్యం విశేషంగా అలరించింది

## ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను కృష్ణ గోపాల సేవా సమితి ప్రతినిదులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రతి రోజు ఏదో ఒక చోట మా సమితి ఆద్వర్యంలో అన్నదానం, అల్పాహారం అందజేత, దుస్తుల పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమని కొనియాడారు. సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు సి. నరోత్తంకుమార్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇసి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, దినేష్ లు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. .



## చిలకలగూడాలో ఆమోదిత ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జోన్ కమీషనర్ మరియు డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్ సర్కిల్ 29, చిలకలగూడాలోని ప్రాంగణం నెం.11-4-333 వద్ద ఆమోదిత ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాన్ని మంగళవారం రోజున స్పెషల్ టాస్క్ ఫోర్స్ కూల్చివేసింది. ఈ కూల్చివేత కార్యక్రమంలో ఏసీపీ పావని, సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, అలాగే టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపు కొరకు మాత్రమే నిధులు విడుదల చేయాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జెఎసి కోర్‌కమిటీ సమావేశం కె.లక్ష్మయ్య చైర్మన్ అధ్యక్షతన జెఎసి కార్యాలయంలో జరిగింది. కోర్ కమిటీ సభ్యులతో పాటు ఏప్రిల్ 2024 నుండి రిటైరైన పెన్షనర్ల ప్రతినిధులు హాజరై ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు, పంపిణీ జరిగిన విధము పెన్షనరీ బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న పెన్షనర్ల బాధలు, మరణాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి గురించిన సమాచారం సేకరించారు. చర్చల అనంతరం ఏకగ్రీవ తీర్మా నాలు ఆమోదించారు. ప్రభుత్వ పెండింగ్ బిల్లుల చెల్లింపు పేరుతో ఇప్పటికి మూడుసార్లు 700 కోట్ల చొప్పున నిధులు విడుదల చేసినా అందులో 80శాతం వర్కింగ్ ఎంప్లాయీస్ పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నారని, పెన్షనరీ బెనిఫిట్స్ గ్రాట్యుటీ, కముటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పెద్దమొత్తంలో ఉన్న జిపిఎఫ్ లాంటివి ఏవీ చెల్లించడంలేదని ఈ విధంగా చెల్లిస్తే ఇంకా సంవత్సరమైనా అందరికి చెల్లింపబడవని ప్రతి నెలా ఇంకా 600 మందికి పైగా రిటైరవుతున్నారని వారికి కూడా చెల్లించాల్సి ఉంటుందని అందువల్ల ప్రతి నెల విడుదల చేసే 700 కోట్ల నిధులు కేవలం ఏప్రిల్ 2024 నుండి రిటైరైన పెన్షనర్లకు మాత్రమే చెల్లించాలని, లేదా పెన్షనరీ బెనిఫిట్స్ కొరకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి ఒకే నెలలో అందరికి ఏకమొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కోర్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇహెచ్ఎస్‌పై ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఇప్పుడు ఇస్తాం, అప్పుడు ఇస్తాం అని ప్రతి వారం 10 రోజుల కొకసారి ప్రకటనలు చేస్తూ 2 సంవత్సరాలు గడిపింది. కాబట్టి వెంటనే క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కొరకు ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని కోరుతూ తీర్మానించింది. ప్రభుత్వం పెన్షనర్ల జెఎసితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పెన్షనర్ల మిగతా స మస్యలపై చర్చించి పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. ఈ వారంలో తెలంగాణ గవర్నర్‌ను కలిసి ఏప్రిల్ 2024 నుం డి రిటైరైన పెన్షనర్లకు మొత్తం పెన్ష నరీ బెనిఫిట్స్‌చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కలిసి మెమోరాండం సమర్పించాలని తీర్మాని ం చారు. పెన్షనరీ బెనిఫిట్స్ మొత్తం డిసెంబర్ నెల 20వ తేదీలోగా చెల్లించని పక్షంలో డిసెంబర్ 24 బుధవారం 2025న అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్ష చేపట్టాలని కోర్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానిం చింది. ఈకార్యక్రమంలో చైర్మన్ కె. లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ తులసి సత్యనారాయణతో పాటు పుల్లయ్య, శుభాకర్ రావు, మోహన్ నారాయణ, జనార్ధన్ భట్, కృష్ణప్రసాద్, జ్ఞానేశ్వర్, జయ ప్రకాశ్‌రావు, నర్సింగ రావు, నరసరాజులతో పాటు కోహెడ్ చంద్రమౌళి, గద్దె జగదీశ్వరాచారి, కనపర్తి దివాకర్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని పలుసూచనలందించారు.

# సమస్యయేతర కాలనీగా న్యూ పద్మ నగర్ కాలనీ నిలిచింది

## చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధి న్యూ పద్మనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినా సమావేశం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీ లో వరద నీటి కాలువ, ఎస్.ఎన్.డి పి నాలా, సిసి రోడ్ పనుల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి కాలనీ అభివృద్ధికి సహకరించిన కార్పొరేటర్ ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కాలనీ లో కమ్యూనిటీ ఆల్ చుట్టూ చైన్ లింక్ మెష్ మరియు షెడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు అల్లంపల్లి శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ యాదవ్, విజయ్ ఆనంద్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీను, దామోదర్ చారి, రమేష్ చారి, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, వేణు గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తన నివాసంలో ఆమె, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ ఆమె కేక్ కట్ చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డితో పాటు గా, నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సహ చర కార్పొరేటర్ లు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డిని కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అల్వాల్, మల్కాజిగిరి, మౌలాలి,గౌతంనగర్ డివిజన్ లకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆమెకు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభా కాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొ రేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..నా కుటుంబ సభ్యులైన మీ అందరి మధ్య పుట్టి నరోజు వేడుకను జరుపుకోవటం తనకెంతో చాలా సంతోషంగా ఉందన్నారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహ కారంతో అల్వాల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపా రు. రానున్న రోజుల్లో మీ అందరి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో అల్వాల్ డివిజన్ నుంచి మరో మారు కార్పొరేటర్ గా విజయం సాధిం చి, తన సేవలను అందజేస్తానని శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకలో సీని యర్ నేత మేకల రాముయాదవ్, మహేష్ గౌడ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి,

## 4న కాకతీయం తెలంగాణ నాట్యం గ్రంథావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : ప్రఖ్యాత కూచిపూడి నర్తకీమణి, నాట్యగురు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ జి. పద్మజారెడ్డి పరిశోధించి రూపొందించిన కాకతీయం తెలంగాణ నాట్యం గ్రంథావిష్కరణ, అభినయ ఉపన్యాస కార్యక్రమం డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పద్మజారెడ్డి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రానికి ప్రత్యేక నాట్యం ఉండాలనే ఉద్దేశ్యంతో గత పదేళ్లుగా వరంగల్ పరిసర ప్రాంతాల్లో దేవాలయాల శిల్పాలను, జాయపసేనాని రచించిన నృత్త రత్నావళితో పాటు పలు గ్రంథాలను పరిశోధించి, నాట్య పండితులతో చర్చించి మేధో మథనం చేసి కాకతీయం నృత్యం తీర్చిదిద్దినట్లు డాక్టర్ పద్మజారెడ్డి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. హైదరాబాద్, అమెరికాలో పలుమార్లు ప్రదర్శించిన కాకతీయం తెలంగాణ నృత్యానికి విశేష స్పందన లభించిందని గుర్తు చేశారు. మరింత మంది ఈ నృత్యం నేర్చుకోవడానికి వీలుగా గ్రంథరూపంలో తీసుకొచ్చామని, ఢిల్లీ నేషనల్ బుక్ ట్రస్ట్ వారు ఈ గ్రంథాన్ని ప్రచురించినట్లు వివరించారు. 4వ తేదీ గ్రంథావిష్కరణకు ముందు నాట్య రంగానికి సంబంధించిన ప్రముఖుల ముందు తన పరిశోధనా వివరాలు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. అదే అంశాలను తన శిష్య బృందం ప్రదర్శించి చూపిస్తారని పద్మజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, పర్యాటక సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. ఆచార్య, ప్రభుత్వ సలహాదారులు ఎంపి జితేందర్ రెడ్డి, పూర్వ ఎంపి పల్లంరాజు, మార్గదర్శి ఎండి శైలజా కిరణ్, పద్మశ్రీ శోభారాజు, సీనియర్ జర్నలిస్ట్ సుశీల్ రావు తదితరులు పాల్గొంటారన్నారు . తెలంగాణ ఖ్యాతిని ద్విగుణీకృతం చేసేందుకు ప్రత్యేక తెలంగాణ నాట్యం కోసం చేసిన తన పరిశోధన, తన కృషిని చూసేందుకు కళాభిమానులు, నాట్య రంగ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆటో డ్రైవర్స్‌కు న్యాయం చెయ్యాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా జారీ చేసిన జీవో న.263/2025 (నిరుద్యోగ నిర్మూలనను స్వయం ఉపాధి పథకం) అమలులో జరిగిన అవకతవకలు ఫైనాన్సర్ల దోపిడి పైవిచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ %ం% వర్కర్స్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శబాంకర్ దయానంద్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణ గూడా, ఐఎన్ టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహా రెడ్డి, మల్లేష్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు.ఈ పథకాన్ని కొంతమంది షోరూం యజమానులు,కార్పొరేట్, ప్రైవేట్ ఫైనాన్సర్లు డీలర్లు కలిసి ఈ పథకాన్ని తమ లాభాల కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు.

అర్హులైన ఆటో డ్రైవర్లకు ఆటోలు ఇవ్వకుండాప్రభుత్వ అనుమతితో వచ్చిన ఆటో వాహనాలను కొంతమంది షో రూమ్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఆటో డ్రైవర్ల ఇష్టానికి విరుద్ధంగా షోరూంలకు అనుబంధమైన ప్రైవేట్ ఫైనాన్స్ ల ద్వారానే లోను తీసుకోవాలని బలవంతం చేస్తున్నారని, అధిక వడ్డీలు విధించి చెల్లింపుల్లో ఆలస్యం జరిగితే ఆటో రిక్షాలను తక్షణమే స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు.

నల్ల బజార్ లావాదేవీలు, కమిషన్ పద్ధతులు సృష్టించిన ఆటో షోరూంలపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పథకాలు పారదర్శకంగా అమలు జరిగేలా ' షోరూంలు,ప్రైవేట్ ఫైనాన్స్ లపై కఠిన నియంత్రణ విధించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణా రెడ్డి,అంబదాసు, సైదులు, నాగమల్లు, అమిత్, నాగరాజు, ఎం డి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథాపురంలో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథాపురంలో మంగళవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, ఏఈ మధురిమతో కలిసి పర్య టించారు. ఈ సందర్భంగా ఆమె, కాలనీలో నెలకున్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు వేయించాలని స్థాని కులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి స్పందిం చిన ఆమె మాట్లాడుతూ త్వరలో రానున్న బడ్జెట్ నిధులతో ఈ రోడ్డు వేయిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జానకి రాం, రామకృష్ణ, వసంత రెడ్డి, మధురిమ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# డా. మర్రి చెన్నారెడ్డి 29వ వర్ధంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 29వర్ధంతిని పురస్కరించుకుని పలువురు నేతలు ఘన నివాళు లు అర్పించారు.ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా గవర్నర్ గా మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలను ఆయన వ్యక్తిత్వం దార్శనికతను ఆదర్శాలను నేతలు కొనియాడారు.డాక్టర్.ఎం. చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్స్( ఇందిరా పార్క్) లో ఈ కార్యక్రమం జరిగింది.రక్తదాన శిబిరం తో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు.పేదలకు దుప్పట్లు పంపిణీ సామాజిక సేవా కార్యక్రమాలు బాలలకు పర్యావరణం పై అవగాహనతోపాటు చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు.డా. ఎం చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్/జీ హెచ్ ఎం సీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మర్రి శశిధర్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.టీ పీ సీ సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్/మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ / ఎమ్మెల్యే నవీన్ యాదవ్/గుత్తా సుఖేందర్ రెడ్డి(శాసన మండలి)/ బండ ప్రకాష్ / దైవజ్ఞ శర్మ / అన్ని పార్టీల నేతలు పాల్గొని మర్రి చెన్నారెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

# తెన్నేటి సుధాదేవికి నివాళి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ సాహితీ వేత్త డా. తె న్నే టి సుధా దేవికి స్వర మాధురి సంస్థ ఘన నివాళులు అర్పించారు.యువ కళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీ నారాయణ ముఖ్య అతిధిగాబపాల్గొన్నారు.తె న్నే టి వ్యక్తిత్వాన్ని కీ ర్తిం చారు.

స్వర మాధురి సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.సంస్థ అధ్యక్షురాలు సాయి పావని తో పాటు ఆలపించినవారు- వెంకీ కుడిగంటి అర్చన రీట రాము బీ ఎస్ ఎన్ ఎల్ ప్రసాద్ శిరీష చిరంజీవి శ్రీరామ్మూర్తి వాసు ఏవీ రమణ వెంకట లక్ష్మీ రాం ద్రోణం రాజు సిరి పాటలు పాడారు.మీసాల పిల్ల ..మెరిసేటి జాబిలి నువ్వే...యమహో నీ యమ యమ అందం...తదితర పాటలను ఆలపించారు

రచయిత్రి డా. తిన్నేటి సుధా దేవికి గాయని గాయకులు ఘన నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# దార్శనికుల నుంచి ప్రేరణ పొందాలి

## విద్యార్థులకు ఐఐటీ హైదరాబాదు డైరెక్టర్ డాక్టర్ బీ.ఎస్.మూర్తి ఉద్బోధ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నిజమైన ఆవిష్కరణకు క్రమశిక్షణా సరిహద్దులు లేవని, ఆచార్య జగదీష్ చంద్రబోస్ వంటి దార్శనికుల నుంచి ప్రేరణ పొందాలని ఐఐటీ హైదరాబాదు డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్. మూర్తి పిలుపునిచ్చారు. 'జేసీ బోస్ ను మనం గుర్తుంచుకున్నప్పుడు, మీరు ఒక ఆవిష్కర్త కావాలనుకుంటే ఎటువంటి అడ్డంకులు ఉండబోవని తెలుసుకోవాలి' అని ఉద్బోధించారు. జేసీ బోస్ 167వ జయంతి సందర్భంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'పాపులర్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ టెక్నాలజీ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జేసీ బోస్ ఆవిష్కరణలు జీవశాస్త్రానికి మించి మైక్రోవేవ్ లు, ప్రారంభ టెలికమ్యూనికేషన్ల వంటి ఇంజనీరింగ్ విభాగాలకు కూడా విస్తరించాయని, అటువంటి మహనీయుల నుంచి మనం ఎంతో నేర్చుకోవాలని డాక్టర్ మూర్తి సూచించారు. భారతదేశ అభివృద్ధి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యక్తపరిచిన వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ (అభివృద్ధి, స్వావలంబన) యొక్క జాతీయ దృక్పథం గురించి డాక్టర్ మూర్తి వివరించారు. భారతదేశం తన సాంకేతికత, ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే అభివృద్ధి చెందిన దేశంగా మారగలదన్నారు. ప్రాథమిక పరిశోధన, క్షిపణి సాంకేతికత, అణుశక్తిలో దేశం గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ, సాంకేతికతను పంచుకోవడానికి అభివృద్ధి చెందిన దేశాలు తరచుగా నిరాకరించినప్పటికీ, స్థిరంగా రాణిస్తోందని చెప్పారు. దిగుమతులను తగ్గించడానికి, స్వావలంబనను పెంపొందించడానికి అన్ని రంగాలలో ఇలాంటి వేగం అవసరమని ఆయన అన్నారు. ఐఐటీ హైదరాబాదులో విద్యా తత్వాన్ని పంచుకుంటూ, సంస్థ యొక్క సరళమైన, ఆవిష్కరణ ఆధారిత పాఠ్యాంశ ప్రణాళికలను డాక్టర్ మూర్తి వివరించారు. తమ విద్యా సంస్థ ఒక ప్రత్యేకమైన ఆరు మాడ్యూల్ సెమిస్టర్ నిర్మాణాన్ని అనుసరిస్తోందని, మొదటి ఏడాది బీటెక్ విద్యార్థులు విభిన్న విభాగాలలో పరిశోధించడానికి అనుమతించే మైక్రో-క్రెడిట్ కోర్సులను అందిస్తోందని పేర్కొన్నారు. స్థిరమైన పాఠ్యాంశాలు లేని ఇంజనీరింగ్ సైన్స్ కోర్సును కూడా ప్రవేశ పెట్టామని, ఇది విద్యార్థుల అభిరుచిని బట్టి ఆయా విభాగాలలో రాణించడానికి వీలు కల్పిస్తోందన్నారు. ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడం కోసం ఐఐటీ హైదరాబాదులో టెక్నాలజీ ఇన్నోవేషన్ పార్కు (టీఐపీ)ని నెలకొల్పామని, దీని సేవలు భారతదేశంలోని ఏ సంస్థలో విద్యనభ్యసించే వారికైనా అందుబాటులో ఉంచినట్టు డాక్టర్ మూర్తి వెల్లడించారు. ఆసక్తి ఉన్నవారు తమ కార్యాలయాన్ని సంప్రదించి, వారి పరిశోధనకు అవసరమైన మార్గదర్శకత్వం, నిధులు, పరిశోధనా మద్దతు, వసతి సౌకర్యాలను కూడా పొందచ్చన్నారు. ఓపెన్ టు ఆల్ టెక్నాలజీస్ (ఓఏటీ) చొరవ కింద తమ ఐఐటీలో అందుబాటులో ఉన్న 560 అధునాతన పరిశోధనా సౌకర్యాలను ఇతర విద్యార్థులు కూడా వినియోగించుకునే వీలు కల్పిస్తున్నట్టు చెప్పారు. అలాగే అన్ని వయస్సుల వారి కోసం 20 ఆన్ లైన్ కోర్సులను కూడా బోధిస్తున్నట్టు డాక్టర్ మూర్తి తెలియజేశారు. 'మీరు ఎలా ఉన్నారో అదే మీరు' అనే సూత్రాన్ని ఉటంకిస్తూ, విద్యార్థులు పెద్ద కలలు కంటూ, ప్రతిష్టాత్మక లక్ష్యాలను సాధించాలని డాక్టర్ మూర్తి ప్రోత్సహించారు. ధైర్యమైన ఆకాంక్షలను వనరులు అనుసరిస్తాయని, ప్రభావవంతమైన ఆవిష్కరణకు అంతర్ విభాగ సహకారం కీలకమని ఆయన స్పష్టీకరించారు. బీటెక్ తొలి ఏడాది విద్యార్థులలో ఆవిష్కరణలు పెంపొందించడానికి భారతి %-% భారతదేశం పరివర్తన చెందడానికి ఎదుగుతున్న ధైర్యవంతుల ఆకాంక్షకులు - అనే కొత్త విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే అంతర్ ఐఐటీల అండర్ గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ కోసం ప్రణాళికలను రచిస్తున్నామన్నారు. నిధుల లభ్యత, మార్గదర్శనం, ఆవిష్కరణ సౌకర్యాల ద్వారా యువ భారత నిర్మాతలను గుర్తించి, మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థ సృష్టించడం ఐఐటీ హైదరాబాదు లక్ష్యంగా పెట్టుకున్నట్టు డాక్టర్ మూర్తి వెల్లడించారు.తొలుత, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్, ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా అతిథిని శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా పర్యవేక్షణలో, లైఫ్ సైన్సెస్ అధ్యాపకురాలు డాక్టర్ జి. నిహారిక ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. లయోలా అకాడమీ, సుచిత్ర (130), సాయి సుధీర్ డిగ్రీ కళాశాల, ఈసీఐఎల్ (70), సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి (60) పాటు గీతం విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయ విద్య ఉపాధి ఉద్యోగాల్లో షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్ పెంచాలి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని హైదరాబాదు వచ్చిన సందర్భంగా నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూ దల అమర్ బాబు, ప్రజా సంఘాల నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జె జెమ్స్ కలిసి దేశంలో పెరిగిన షెడ్యూల్ కులాల జనాభా ప్రకారం దేశవ్యాప్తంగా రిజర్వేషన్ పెంచి అమలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సూరారం చౌరస్తా కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం తయారుచేసి ఆనాటి జనాభా ప్రకారం పదిహేను శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. 76 సంవత్సరంలో భారతదేశంలో షెడ్యూల్ కులాలు జనాభా పెరిగి జనాభాకనుకూలంగా రిజర్వేషన్ పెంచడం లేదన్నారు. పెరిగిన జనాభాకు అనుకూలంగా భారతదేశంలో రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధిలో రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలు



జరిపి ఎస్సీల జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడుప భూదల బాబురావు, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు బి ఆనంద్ బాబు, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితానని స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ వద్ద సెవరేజ్ లైన్ స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ జలమండలి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సెవరేజ్ లైన్ స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల డ్రైనేజ్ పొంగిపొర్లుతుందని ఇంజనీరిం జలమండలి అధికారులకు బకెట్ క్లీనింగ్ చేయించాలని సూచించారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. డివిజన్ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. . ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్ , హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అడిషనల్ డిజిఎం శివ , వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

# చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డిపోచంపల్లి నివాసులు గుండు రాజు కుమారుని పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, నాయకులు సత్యనారాయణ, చింతా వెంకటేష్, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్, రాజు, గణేష్, శ్రీరామ్, సాయి, బన్నీ, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష మనసుకు పునీతత్వాన్నిస్తుంది

### శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష మనసుకు పునీతత్వాన్నిస్తుందని, ఆధ్యాత్మిక ఆనందాన్ని, మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయం వద్ద గురుస్వామి శేఖర్ యాదవ్, అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న 18వ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, భారత్ కుమార్, నాయకులు రఘునాథ్, రాకేష్, పవన్, రాజు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిక్షనరీల పంపిణీ

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో, పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు సహకారంతో విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కింగ్స్ ప్రెసిడెంట్ రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ 320 డి గవర్నర్ అమర్ నాథ్ రావు హాజరై విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు.ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమమవుతుందని అన్నారు.విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు పాఠశాలలో వెంటనే రూ. 1,00,000 విలువ చేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.అలాగే పాఠశాల అభివృద్ధికి సంబంధించి మరే పనులు లేదా సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,ప్రవీణ్,డి. లక్ష్మీనారాయణ గౌడ్,అశోక్ గౌడ్,జనార్దన్ రెడ్డి,సుధీర్,నర్సింలు, కరుణాకర్, రీజియన్ చైర్మన్ రమణ,రంగారెడ్డి పి ఆర్ టి యు అధ్యక్షులు మహేందర్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి,ఉదయకుమారి, కర్ణ, లక్ష్మి, వీరేశం, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపరిచేలా ఆటో ప్రచార కార్యక్రమం

అమీర్ పేట,మేజర్ న్యూస్:జాతీయ కాలుష్య నిరోధక దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాలుష్యంతో పాటు దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మండలి ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న కార్యక్రమాలను చేపట్టారు.అందులో భాగంగా ఆటో ప్రచారాన్ని చేశారు.ఈ విషయమై సంస్థ అధికారులు మాట్లాడుతూ డిసెంబర్ 2న ప్రతి ఏడాది జాతీయ కాలుష్య నిరోధక దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు.అందులో బాగంగా ఈ ఏడాది ఆటో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.చెత్త దహనం వలన కలిగే దుష్ఫలితాలు, వాహన కాలుష్యం గురించి ప్రచారం చేశామన్నారు.అంతేకాకుండా వాయు నాణ్యత పడిపోతున్న తీరు,దాన్ని మెరుగుపరిచే విధానాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై సందేశాత్మక పోస్టర్లను ఆటోలకు అంటించామని చెప్పారు.బేగంపేటలోని నేషనల్ హైస్కూల్ విద్యార్థులకు




పర్యావరణపై అవగాహన కోసం క్విజ్ పోటీ పెట్టామన్నారు.విద్యార్థులు పోటీలో చురుకుగా పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి అని టీజీపీసీబీ అధికారులు స్పష్టం చేశారు.కాలుష్య నివారణ కోసం ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్సు మానక్-బాల్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్‌ను తిలకించిన నాంపల్లి జోన్ విద్యాశాఖాధికారులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్సు మానక్ ఏగ్జిబిషన్,జిల్లా స్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ అధికారి బానోత్ వేంకటేశ్వర్లు,నాంపల్లి జోన్ డిప్యూటీ ఐఒస్ విశ్వనాథం గుప్తాలు పాల్గొని,విద్యార్థులు తయారు చేసిన ఏగ్జిబిట్లను ప్రత్యేకంగా తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏగ్జిబిషన్లవల్ల విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు,విద్యార్థుల్లో భయాన్ని పారద్రోలేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తున్నందువల్ల, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థుల్లోకూడ పోటీతత్వం పెరిగిపోయి, పరీక్షల్లో మంచి ఫలితాల సాధనదిశగా పరుగులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి,విద్యార్థుల చేతులమీదుగా తయారుచేసిన ఏగ్జిబిట్లను సందర్శించి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిగారిని,హనుమాన్ వ్యాయామశాల పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాల ధరించి వచ్చిన కన్నెస్వామికి పాఠశాలలోకి అనుమతి నిరాకరణ

● విద్యార్థికి అవమానం జరిగిందంటూ గురుస్వాముల ఆగ్రహం

● చంద్రగిరి కాలనీలో స్వల్ప ఉద్రిక్తత ● ఏ మతానికి అడ్డు రాని ఆంక్షలు, హిందూ మతానికే అడ్డొస్తాయా.. ? : రవికుమార్ గురుస్వామి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అయ్యప్ప మాల ధరించి వచ్చిన ఓ విద్యార్థిని పాఠశాల లోపలికి అనుమతి నిరాకరించింది ఆ పాఠశాల యాజమాన్యం. ఈ ఘటన మంగళవారం మల్కాజిగిరి నియోజక వర్గం లోని వినాయక్ నగర్ డివిజన్ చంద్రగిరి కాలనీ నలంద స్కూల్ లో జరిగింది. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలో, అక్కడే మూడో చదువుతున్న విద్యార్థికి అవమానం జరిగిందని అయ్యప్ప స్వాములు ఆగ్రహం వెలిబుచ్చారు. మొన్న అయ్యప్ప మాల ధరించారని కాంచన్ బాగ్ ఎస్సై కృష్ణ కాంత్ కు ఆంక్షలు విధిస్తూ పోలీసు ఉన్నతాధికా రులు అతనికి మెమో జారీ చేసిన ఘటన మరవక ముందే, తిరిగి చంద్రగిరి కాలనీ నలంద స్కూల్లో చోటు చేసుకోవడం శోచనీ యమని స్వాములు అన్నారు. మూడో తరగతి చదువుతున్న విద్యార్థి అయ్యప్ప మాల ధరించి పాఠశాలకు రావడంతో సదరు కన్నెస్వామిని స్కూల్ లోపలికి ప్రవేశం లేదంటూ అడ్డుకుని అవమానించి, ఆంక్షలు విధించారు స్కూల్ నిర్వాహకులు. ఈ సమాచారం అందుకున్న గురుస్వామి రవికుమార్ నేతృత్వంలో మల్కాజిగిరిలో మాల ధరించిన గురుస్వా ములు, స్వామి మాలధారులు అందరూ కలిసి నలంద స్కూల్ వద్దకు చేరి ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఇదే విషయమై స్వాములు, ప్రిన్సిపల్ ను నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు జరగకుండా చూసుకుంటామని ఎట్టకే లకు ప్రిన్సిపల్ హామీ ఇవ్వడంతో అయ్యప్ప స్వామి మాలాదారులు శాంతించి, తమ నిరసనను విరమించారు.ఈ



సందర్భంగా రవికుమార్ గురుస్వామి మాట్లాడుతూ సమాజంలో హిందూ మతం అంటే అందరికీ చిన్న చూపే,కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించే అయ్యప్ప మండల దీక్ష అడుగడుగునా ఉద్యోగులకు, విద్యార్థులకు ఆంక్షలు విధిస్తూ అడ్డుపడడం సరికాదని అన్నారు. ఇటీవల సినీ దర్శకుడు రాజమౌళి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగరాజు, శ్రవణ్ యాదవ్, బాలకృష్ణ, నానిగౌడ్ సురేష్, ఉంగరాల శ్రీని వాస్, నరేష్ తో పాటు పెద్ద ఎత్తున స్వాములు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమీషనర్‌ను కలిసిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి కార్రొపేటర్ సామల హేమ మారేడ్‌పల్లి లోని జీహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ ను కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు అంశాలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డివిజన్ లోని చిలకలగూడా ప్రాంతంలో పర్యటించారు. పార్క్‌లోనికి వచ్చే వాకర్స్ కు పలు సౌకర్యాలు చేయడానికి మరియు పార్కును అభివృద్ధికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, జిహెచ్ఎంసి ఏ.ఈ. కౌశిక్, బిఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, నవీన్ చారి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అభినందన! !





:గాయని ఇంద్రాణి పుట్టిన రోజును పురస్కరించుకుని త్యాగరాయ గానసభలో గాయనీ గాయకులు ఆత్మీయంగా సత్కరించారు!
:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## వ్యక్తిపై పేడ ట్రాక్టర్ లోడ్ ట్రాలీ పడి మృతి



హయత్? నగర్? , మేజర్? న్యూస్?: పేడ లోడ్?తో వెళ్తున్న ట్రాక్టర్?, పక్క నుంచి వెళు తున్న బైకర్?పై పడి వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్? నగర్? పోలీస్? స్టేషన్? పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురికి చెందిన పొనెమోని శివకుమార్? యాదవ్? (30) గౌరెల్లి సమీపంలోని తారమతిపేట వెళ్లే రోడ్డులోని టర్నింగ్? వద్ద బైక్? పై ఇంటికి వెళ్తున్నాడు. ఎదురుగా పేడ లోడ్?తో వస్తున్న ట్రాక్టర్? అతివేగం, అజాగ్రత్తగా వెళ్తుండగా, అదుపుతప్పి పేడ ట్రాలీ శివకుమార్? యాదవ్?పై పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్? డ్రైవర్? పరారీలో ఉన్నాడు. శివకుమార్?కు రెండేండ్ల కూతురు, తొమ్మిది నెలల కొడుకు ఉన్నాడు. తండ్ర సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## జలమండలిలో 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరం దరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉందని..

# విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని,తరగతి గదిలోనే దేశ భవిషత్తు ఉందని,విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి ఫలితాలను సాధించేదిశగా పయనించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనుంచి 20 మంది విద్యార్థులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లద్వారా జరుగుతున్న పనితీరు,వాటి బాధ్యతలను కలెక్టరేట్ ఇన్‌ఛార్జ్ ఏ.ఓ. విజయలక్ష్మి ప్రత్యేకంగా విద్యార్థులకు వివరించారు. తదుపరి విద్యార్థులతో తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ముఖాముఖిలో పాల్గొని ప్రసంగిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకం,పాఠశాలలోని మౌళిక వసతులు ఇతర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. ప్రపంచమే ఒక పాఠ్య పుస్తకమని,తమ చుట్టూ జరిగే విషయాలను విద్యార్థులు తప్పక తెలుసుకోవాలని,విద్య,కొత్త సాంకేతికతతోపాటు సామాజీక అంశాలపైకూడా అవగాహన ఎంతో అవసరమన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వంఆనేక మార్పులు తేవటంతో విద్యార్థుల మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని ఆమె గుర్తుచేశారు. ఈ పర్యటన వల్ల విద్యార్థుల్లో మేధా శక్తి మరంత పెరుగుతుందన్నారు.

# రిటైర్మెంట్ వేడుకలు

### నాగ బెన్నేశ్వర్ రావు



స్వగృహం అపార్ట్మెంట్ సెల్లార్ లో సహోద్యోగులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరుపుకున్నారు... పడాల నాగ బెన్నేశ్వర రావు ఏఆర్ఎస్ఐ - గా రిటైర్మెంట్ అయ్యారు...: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా నిందితుడిని అరెస్టు చేసిన బండ్లగూడ పోలీసులు

### నిందితుడినుంచి 10 తులాల బంగారం-10 తులాల వెండి స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఇండ్లల్లో ఏవరులేని సమయంలో ఇంటి తాళాలను విరగ్గొట్టి,ఇళ్ళల్లో చోరీలకు పాల్పడుతూ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతూ జైలుకువెళ్ళినప్పటికి,అతనిమీద పి.డి.యాక్టును ప్రయోగించినప్పటికి తిరిగి దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఘరానా నిందితుడిని బండ్లగూడ పోలీసులు అరెస్టుచేసి, నిందితుడినుంచి 10 తులాల బంగారం,10 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు చాంద్రాయణ్‌గుట్ట డివిజన్ ఏ.సి.పి. ఏ.సుధాకర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్. దేవేందర్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విష్ణు వర్ధన్‌రెడ్డిలతోకల్సి వివరించారు. బాలాపూర్‌లోని అలీనగర్ కు చెందిన మహ్మద్ సలీమ్ (52) ఇతను 150 ఇళ్ళల్లోకివెళ్లి చోరీలకు పాల్పడిన కేసులు ఉన్నట్లు,ఇతనిమీద సస్పెక్ట్ షీట్‌నుకూడా తెరిచినట్లు ఆయన చెప్పారు. 2018లో ఇతనిమీద కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్‌లో పి.డి.యాక్టును ప్రయోగించారని,తిరిగి 2021లో ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో పి.డి.యాక్టును ప్రయోగించారన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు ఇళ్ళల్లో చోరీలకు పాల్పడినట్లు,బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,మంగళవారం నిందితుడు అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడిని అరెస్టు చేసి,అతనివద్దనుంచి సుమారు రూ.10లక్షల విలువైన 10తులాల బంగారం,10 తులాల 10 తులాల వెండి అభరణాలను స్వాధీనం చేసుకుని నిందితుడని రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఎంతో చాకచక్యంగా ఛేధించి, ఘరానా నిందితుడిని అరెస్టు చేయడంలో ఎంతో కీలకపాత్రను పోషించిన బండ్లగూడ ఎస్.ఐ. కె. యాదయ్య,అతని టీమ్‌లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కేసును సౌత్ ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి. శ్రీకాంత్ ఆదేశాలమేరకు ,ఏ.సి.పి. ఏ. సుధాకర్ పర్యవేక్షణలో,ఇన్‌స్పెక్టర్,డి.ఐ.ల ఆధ్వర్యంలో చేపట్టారు.

# శేరిలింగంపల్లి డివిజన్‌లో మౌళిక వసతుల సమస్యలపై పాదయాత్ర

### ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్, శిల్ప గార్డెన్, వుడ్‌ల్యాండ్ ప్రీమియర్ కాలనీల్లో కొనసాగుతున్న మౌలిక వసతుల సమస్యలను పరిశీలించేందుకు ఎమ్మెల్యే గాంధీ మంగళవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జిహెచ్‌ఎంసీ,జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డ్రైనేజీ పొంగిపొర్లడం, ఔట్‌లెట్ లేమితో రోడ్లపై మురుగు నీరు ప్రవహించడం, పూడిక నిలిచిపోవడం, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, వీధి దీపాల లోపాలు, పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తెచ్చారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ “డ్రైనేజీ సమస్యకు తక్షణ చర్యలు తీసుకుంటామని, మ్యాన్‌హోల్ నుండి మ్యాన్‌హోల్ వరకు పూడికను తొలగించి ప్రవాహాన్ని సాఫీగా సాగేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. ఔట్ లెట్ సమస్యను వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను త్వరగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. దశలవారీగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, నీటి సరఫరా వంటి సేవలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.“పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో శంకుస్థాపన చేసి పిల్లలు, వృద్ధులకు అనువుగా పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఈఈ శిరీష, డీఈ ఆనంద్, జలమండలి మేనేజర్ సందీప్, మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజు, కోడిచెర్ల రాములు, సత్యం, శశాంక్ పవన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పట్టువీడని ప్రజలు.. మద్యం దుకాణం మూసివేత

### ఫలించిన డాక్టర్ కోట నీలిమ కృషి



అమీర్ పేట,మేజర్ న్యూస్:మద్యం ఆరోగ్యానికే కాదు..సమాజానికి కూడా హానికరం.అందులోనూ నివాస ప్రాంతాల సమీపంలో అది మరింత ప్రమాదకరం అని ప్రజలు అంటున్నారు.అందుకే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గురుమూర్తిలేన్ ప్రాంత నివాసితులు తమ ప్రాంతంలోని ఏర్పాటైన మద్యం దుకాణం మూసివేయాలని గత కొద్ది సంవత్సరాలుగా పోరాడుతున్నారు.ఎట్టకేలకు వారి పోరాటం పలించింది. పట్టువీడని ప్రజల పోరాటానికి సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ కృషి తోడవ్వడంతో మద్యం దుకాణం మూసివేత సాకారమైంది. దీంతో నివాసితుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.ఈ మేరకు గురుమూర్తి లేన్ వాసులు కోట నీలిమ కోసం అభినందన సభను నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఆమెను ఘనంగా సన్మానించారు.తమ ప్రాంతంలో మద్యం దుకాణం మూసివేతకు పాటుపడిన నీలిమపై అభినందనల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల సంక్షేమం కోసం ఎంత దూరమైన వెళ్తుందన్నారు.గురుమూర్తి లేన్ వీధి ప్రారంభంలోనే మద్యం దుకాణం ఏర్పాటు వల్ల ప్రజలు ఇబ్బంది పడిన తీరును గుర్తు చేసుకున్నారు.బిఆర్ఎస్ హయాంలో మద్యం దుకాణం ఏర్పాటు చేశారన్నారు.స్థానికులు తమను సంప్రదించడంతో వారి బాధను అర్థం చేసుకున్నాం అన్నారు.బాధ్యత గల పౌరురాలిగా హక్కు అనే ఎన్జీఓ ద్వారా మద్యం దుకాణం తరలింపుపై పోరాటం చేశామన్నారు.తమ పోరాటంపై గత ప్రభుత్వం స్పందించి కేవలం పర్మిట్ రూం మూసివేసి చేతులు దులుపుకుందన్నారు.దీంతో మహిళలు, యువతులు,చిన్న పిల్లలకు అసౌకర్యం తప్పలేదన్నారు.మరోసారి స్థానికులు తనకు ఫిర్యాదు చేయడంతో అధికార పక్ష నేతగా అధికారులపై ఒత్తిడి తెచ్చామన్నారు.వైన్ షాప్ మూసివేసే విధంగా చర్యలు తీసుకోగలిగామన్నారు.ప్రజా సమస్య పరిష్కారంలో తాను ఒక భాగమవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.గురుమూర్తి లేన్ వాసులు మాట్లాడుతూ కోట నీలిమ లేకపోతే మద్యం దుకాణం తరలింపు సాధ్యమయ్యేది కాదన్నారు.అందుకు గానూ ఆమెకు ధన్యవాదాలను తెలియజేశారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072